15-12-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు లౌకిక, అలౌకిక పరివారంతో సంబంధాలను నిర్వర్తించాలి, కానీ ఎవరిపైనా మోహము ఉండకూడదు, మోహజీతులుగా అవ్వాలి"

ప్రశ్న:- ఇది వినాశన సమయము, అందుకే తండ్రి యొక్క ఏ శ్రేష్ఠ మతాన్ని అందరికీ వినిపిస్తూ ఉండండి?

జవాబు:- తండ్రి యొక్క శ్రేష్ఠ మతం వినిపించండి, వినాశనానికి ముందే తమ పాపాల యొక్క లెక్కాచారాలను సమాప్తం చేసుకోండి. తమ భవిష్యత్తును శ్రేష్ఠముగా తయారుచేసుకునేందుకు తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవ్వండి. వినాశనానికి ముందే జ్ఞానము మరియు యోగముతో ముక్తి-జీవన్ముక్తి యొక్క వారసత్వం తీసుకోండి. మొత్తం పురుషార్థము ఇప్పుడే చేయాలి. తండ్రిపై అంతా బలిహారం చేసినట్లయితే 21 జన్మల కోసము లభిస్తుంది. తండ్రికి చెందినవారిగా అయి ప్రతి అడుగులోనూ డైరెక్షన్ తీసుకుంటూ ఉండండి.

ఓంశాంతి. తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తారు. ఇప్పుడు మీరు ముగ్గురు తండ్రులతోనూ సంబంధాన్ని నిర్వర్తించాలి. భక్తి మార్గంలో ఇద్దరు తండ్రులతో సంబంధం నిర్వర్తించవలసి ఉంటుంది. సత్యయుగములో ఉన్నప్పుడు ఒక్క తండ్రితోనే సంబంధం నిర్వర్తించవలసి ఉంటుంది. ఇది సరిగ్గా ఉంది కదా? లెక్క బుద్ధిలో కూర్చుంటుందా? ఎవరికి చెందినవారిగా అవ్వాలో, వారితో సంబంధం కూడా నిర్వర్తించవలసి ఉంటుంది. అందుకే తండ్రి అంటారు, లౌకిక కుటుంబ పరివారముతో కూడా అంతిమం వరకు సంబంధం నిర్వర్తించాలి. ఎవరైనా లౌకిక సంబంధీకులకు ఉత్తరం రాస్తే అది వయా పోస్టాఫీస్ వెళ్తుంది. ఇక్కడ కూడా అనంతమైన తండ్రికి ఉత్తరం రాస్తారు, శివబాబా కేరాఫ్ బ్రహ్మా. ఈ విషయాలను మీరు తప్ప ఇంకెవ్వరూ అర్థం చేసుకోరు. ఇక్కడికి ఎవరైనా కొత్త వ్యక్తి వచ్చి కూర్చుంటే, వారితో బాబా, నీకు ముగ్గురు తండ్రులు ఉన్నారని అంటే, వారు అర్థం చేసుకోలేరు. ఒకరు లౌకిక తండ్రి, రెండవవారు - ఈ సంగమయుగీ అలౌకిక తండ్రి మరియు మూడవవారు పారలౌకిక తండ్రి అయితే అందరికీ ఉన్నారు. భక్తి మార్గంలో కూడా ఉన్నారు, ఇప్పుడు కూడా ఉన్నారు. ఇది ఎవ్వరికీ తెలియదు. కేవలం వారికి గాయనం మరియు పూజ చేస్తారు. పిల్లలైన మీకు ముగ్గురు తండ్రుల జీవిత కథ గురించి తెలుసు. ఎన్ని విషయాలు అర్థం చేయించవలసి ఉంటుంది.

సత్యయుగములో అందరూ సద్గతిలో ఉంటారు. చాలా సుఖీగా ఉంటారు. అందరూ సుఖధామంలో, శాంతిధామంలో ఉంటారు. రావణ రాజ్యంలో అందరూ దుఃఖితులుగా ఉన్నారు. దేవతలు వామ మార్గంలోకి వెళ్తారు, అప్పుడు పడిపోవడము మొదలుపెడతారు. బంగారు ద్వారక నీటి కిందికి వెళ్ళిపోయిందని చూపిస్తారు. ఈ చక్రం తిరుగుతూ ఉంటుంది. కొత్తది పైకి వచ్చినప్పుడు, పాతది కిందకు వెళ్ళిపోతుంది. తర్వాత సత్యయుగము కిందకు వచ్చినప్పుడు కలియుగము పైకి వస్తుంది. మళ్ళీ సత్యయుగము పైకి ఎప్పుడు వస్తుంది? 5,000 సంవత్సరాల తర్వాత. పిల్లల బుద్ధిలోకి ఈ జ్ఞానమంతా వచ్చింది. నాలెడ్జ్ అయితే సహజంగా ఉంది. కేవలం యోగము యొక్క శ్రమ చేయవలసి ఉంటుంది. కొందరు ఎక్కువగా స్మృతి చేస్తారు, కొందరు తక్కువగా స్మృతి చేస్తారు. కావున మాత-పిత పిల్లలకు అర్థం చేయిస్తారు - లౌకిక సంబంధీకులతో కూడా సంబంధం నిర్వర్తించాలి. ఈరోజు కాకపోతే రేపు వారి బుద్ధిలో కూడా కూర్చుంటుంది. ఇది సరిగ్గా ఉంది అని చూస్తారు. ఒక్క తండ్రిని స్మృతి చేయాలి. సాధు-సన్యాసులు, గురువులు మొదలైనవారు ఎవ్వరినీ స్మృతి చేయకూడదు. స్మృతి చైతన్యమైనవారిని కూడా చేస్తారు, అలాగే జడాన్ని కూడా చేస్తారు. సత్యయుగములో ఎవరిపైనా కూడా మోహము ఉండదు. అక్కడ మోహజీతులుగా ఉంటారు. ఇక్కడ అందరిలోనూ మోహం ఉంటుంది. తేడా ఉంది కదా. డ్రామాలో ప్రతి ఒక్క యుగానికి తమ-తమ ఆచార-వ్యవహారాలు ఉన్నాయి. దీనిని తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు ఎందుకంటే తండ్రే నాలెడ్జ్ ఫుల్. వీరు కూడా తండ్రి, వారు కూడా తండ్రి. వారు కూడా రచయిత, వీరు కూడా రచయిత. బ్రహ్మా ద్వారా రచిస్తారు, దత్తత తీసుకుంటారు. దత్తత తీసుకోవడము అనగా తమవారిగా చేసుకోవడము. శూద్ర ధర్మం వారిని, ఎవరిదైతే అనేక జన్మలలో కూడా అంతిమ జన్మనో, వారిని తండ్రి దత్తత తీసుకుంటారు. పిల్లలైన మీరు తండ్రిని తెలుసుకున్నారు మరియు తండ్రి ద్వారా సృష్టి చక్రాన్ని కూడా తెలుసుకున్నారు. తండ్రి ద్వారా ఏం వారసత్వం లభిస్తుంది, దానిని కూడా తెలుసుకున్నారు. మీరు పెద్దవారు, అందుకే దత్తత తీసుకోబడ్డారని అర్థం చేసుకున్నారు. అర్థం చేసుకోకుండా ఎలా దత్తత తీసుకోబడతారు. ఎవరికైనా పిల్లలు లేకపోతే వేరొకరిని తమ పిల్లలుగా చేసుకుంటారు. షావుకార్లకే పిల్లలుగా అవుతారు. పేదవారికి పిల్లలుగా ఏమైనా అవుతారా. నాకు పిల్లలు కావాలి అని తండ్రి అంటారు. తప్పకుండా దత్తత తీసుకుంటారు. ఇది కూడా

మీకు తెలుసు - ఎవరినైతే కల్పక్రితము దత్తత తీసుకున్నారో, వారినే దత్తత తీసుకుంటారు. ఏ పాత్ర అయితే కల్పక్రితము నడిచిందో, ఆ పాత్రే రిపీట్ అవుతూ ఉంటుంది. ఎప్పుడైతే నా వారిగా అవుతారో, అప్పుడు వారిని చదివిస్తాను. తండ్రిని మరియు ఇంటిని స్మృతి చేయండి. సుఖధామాన్ని మరియు శాంతిధామాన్ని స్మృతి చేయడము చాలా సహజము. కానీ బుద్ధి చాలా విశాలంగా ఉండాలి. చిన్న పిల్లలు అర్థం చేసుకోలేరు, వారు కేవలం బాబా, బాబా అని అంటారు, ఇంకెవ్వరి వద్దకు వెళ్ళరు. ఇక్కడైతే అన్నీ గుప్తమైన విషయాలు. వివేకం కూడా ఉంది - బుద్ధికి శక్తి లభిస్తుంది. శక్తి లభించడంతో బంగారంగా అయిపోతారు. ఎవరైనా బలహీనంగా ఉంటే వారికి బంగారపు రసాయనాన్ని తాగిస్తారు. బంగారం యొక్క నీటిని కూడా తయారుచేస్తారు. ఇక్కడైతే మీకు ఆత్మిక జ్ఞానం లభిస్తుంది. ఈ జ్ఞానమే సంపాదన. నాలెడ్జ్ అయితే అందరికీ ఒకటే లభిస్తుంది, ఇక ఎవరు ఎంత పురుషార్థం చేస్తే అంత. ఇందులో తికమకచెందే లేక గాబరాపడే విషయమేమీ లేదు. కేవలం బాబాకు చెందినవారిగా అవ్వాలి. బాబా యొక్క వారసత్వాన్ని స్మృతి చేయాలి. రోజంతా అయితే నిరంతరం స్మృతి చేయలేరు. వ్యాపారం మొదలైనవి కూడా చేయాలి. కొందరికైతే వ్యాపారం మొదలైనవి కూడా లేవు, అయినా స్మృతి చేయలేరు. ఎప్పటివరకైతే కర్మాతీత అవస్థ ఏర్పడదో, అప్పటివరకు పురుషార్థం చేస్తూ ఉండాలి. ఆ వాయుమండలం కనిపిస్తుంది, ఇప్పుడు సమయం సమీపంగా వస్తూ ఉందని అర్థం చేసుకుంటారు. ఎప్పుడైతే చాలా దుఃఖం కలుగుతుందో, అప్పుడు మళ్ళీ భగవంతుడిని స్మృతి చేస్తూ ఉంటారు. మృత్యువు ఎదురుగా కనిపిస్తుంది. మా సంపాదన తక్కువగా ఉందని మీలో కూడా అందరికీ తమ అవస్థ గురించి తెలుస్తుంది. యోగము ఉన్నట్లయితే ఆత్మ నుండి తుప్పు తొలగుతూ ఉంటుంది. ఆ తర్వాత బాబా కూడా బుద్ధి తాళాన్ని వదులు చేస్తారు. మనుష్యులు అనారోగ్యంగా ఉన్నప్పుడు ఈశ్వరుడిని స్మృతి చేస్తారు, భయము ఉంటుంది. అందరూ వారితో స్మృతి చేయిస్తారు - రామ అనండి, రామ అనండి అని. తండ్రి అంటారు - తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేస్తూ ఉండండి. ఒకరినొకరు సావధానపర్చుకుంటూ ఉన్నతిని పొందాలి. పురుషుడు నడుస్తూ స్త్రీని నడిపించకుండా ఉండడము, అలా కాదు. ఇది హాఫ్ పార్ట్నర్ యొక్క జోడీ, కానీ ఈరోజుల్లో హాఫ్ పార్ట్నర్ అని కూడా భావించరు. కొంతమంది గౌరవము ఉంచుతారు, లేదంటే ఈ రోజుల్లో ఎలాంటి పిల్లలు ఉంటారంటే, వారు తండ్రి ఆస్తిని పోగొట్టేస్తారు, తల్లిని అడగనే అడగరు. అక్కడ ఈ విషయాలేవీ ఉండవు, ఎప్పుడూ దుఃఖం ఉండదు. ఇక్కడ మొట్టమొదట దుఃఖమే లభిస్తుంది. నిశ్చితార్థం అవ్వగానే కామం యొక్క ఖడ్గం తగులుతుంది. దేవీలకు ఖడ్గాలు మొదలైనవి చూపిస్తారు. వాస్తవానికి ఇవి జ్ఞానం యొక్క అలంకారాలు. స్వదర్శన చక్రం కూడా దేవతలకు ఉండదు. ఇవి బ్రాహ్మణులైన మీకు సంబంధించినవి. గద కూడా మీకు గుర్తు. జ్ఞాన గదతో మీరు మాయపై విజయాన్ని పొందుతారు. ఇకపోతే, అక్కడ ఇటువంటి వస్తువుల అవసరం ఉండదు. అక్కడ చాలా ఆనందంతో ఉంటారు. తపస్య చేయాల్సిన అవసరం కూడా ఉండదు. అదైతే తపస్య యొక్క ఫలము. సూక్ష్మవతనములో ఫరిశ్తాలు ఉంటారు. అది ఫరిశ్తాల ప్రపంచము. ఇక్కడ ఫరిశ్తాలు ఉండరు. దేవతలను దేవతలు అనే అంటారు, అక్కడ ఉండేవారు ఫరిశ్తాలు మరియు ఇక్కడ ఉండేవారు మనుష్యులు. అందరివీ వేర్వేరు సెక్షన్లు. సత్యయుగములో దేవతలు రాజ్యం చేస్తారు. అది టాకీ ప్రపంచము, సూక్ష్మవతనము మూవీ ప్రపంచము. ప్రపంచాలు కూడా మూడు ఉన్నాయి - మూలవతనము, సూక్ష్మవతనము మరియు స్థూల వతనము. మూడు లోకాలు అని అంటారు కదా. మీ బుద్ధిలో ఇది ప్రాక్టికల్ లో ఉంది. మనుష్యులైతే చెప్పుడు మాటలపై నడుస్తారు. ఈ ప్రపంచం యొక్క చక్రము ఎలా తిరుగుతుంది అన్నది మీరు మంచి రీతిలో తెలుసుకున్నారు. మూడు కాలాల గురించి మీకు తెలుసు. కేవలం తండ్రి తప్ప ఆది మధ్యాంతాల రహస్యము ఎవ్వరూ చెప్పలేరు. ఎవ్వరూ త్రికాలదర్శిగా కారు. మూల వతనములో ఆత్మలు ఎక్కడ ఉంటాయి, ఎలా ఉంటాయి అన్నది ఎవరికైనా తెలుసా ఏమిటి. మీకు తెలుసు, అక్కడ ఆత్మల వృక్షం ఉంది. అక్కడి నుండి నంబరువారుగా వస్తారు. ఆత్మలమైన మనమందరమూ పిల్లలము, శివబాబా యొక్క మాలలో ఉన్నాము. ఎలాగైతే వంశవృక్షాన్ని తయారుచేస్తారు. క్రిస్టియన్లు కూడా వృక్షము తయారుచేస్తారు, సంతోషాలు కూడా జరుపుకుంటారు. క్రైస్టు యొక్క జన్మదినాన్ని జరుపుకుంటారు. ఇప్పుడు మీరు ఎవరి జన్మదినాన్ని జరుపుకుంటారు? మన ధర్మ స్థాపకులు ఎవరు అన్నది మనుష్యులకు తెలియనే తెలియదు. మిగిలిన అన్ని ధర్మాలను స్థాపన చేసేవారి లెక్కను తీస్తారు. దేవీ-దేవతా ధర్మాన్ని ఎవరు స్థాపన చేసారు, ఇది ఎవ్వరికీ తెలియదు. తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు, మెజారిటీ మాతలదే ఉంది. శక్తుల యొక్క గౌరవాన్ని పెంచాలి. మేము తెలివైనవారమని దేహాభిమానం వచ్చేయడము, అలా ఉండకూడదు. అలా కాదు. అయినా కూడా మాతలపై గౌరవము ఉంచాలి. పేరే ఉంది బ్రహ్మాకుమారీ విశ్వవిద్యాలయము. జ్ఞాన కలశాన్ని మాతల శిరస్సుపై పెడతారు. వారు చురుకైనవారు. సరస్వతి చేతిలో సితారను చూపించారు. శ్రీకృష్ణుడు మరియు సరస్వతి యొక్క సంబంధం గురించి కూడా తెలియదు. సరస్వతి బ్రహ్మాకు కూతురు. ఇది కూడా ఎవరికైనా కష్టం మీద తెలుస్తుంది. ప్రతి ఒక్క విషయాన్ని మంచి రీతిలో అర్థం చేయించడం జరుగుతుంది.

తండ్రి అర్థం చేయించారు, ఈ జ్ఞాన యోగాలు లేకుండా ఎవరూ ముక్తి-జీవన్ముక్తులను పొందలేరు. మిగిలిన వారందరూ అయితే ఇది చదవరు కూడా. ప్రతి ఒక్కరు తమ లెక్కాచారాలను సమాప్తం చేసుకోవాలి. పాపం యొక్క దండన అయితే లభిస్తుంది. ప్రపంచం వారు ఇది వినాశన సమయమని అర్థం చేసుకోరు. మీ పాపాల యొక్క లెక్కాచారాలన్నీ సమాప్తమవుతాయి. భవిష్యత్తు కోసం ఎంతగా జమ చేసుకోవాలంటే అది అర్ధకల్పం వరకు నడవగలగాలి. మొత్తం పురుషార్థము ఇప్పుడే చేయాలి. తండ్రి అంటారు, అన్నింటినీ బలిహారము చేస్తే, దాని ఫలము 21 జన్మల కోసం లభిస్తుంది. పేదవారు వెంటనే వ్యాపారం చేయగలరు. ఎవరి వద్దనైతే లక్షలు-కోట్లు ఉంటాయో, వారి బుద్ధిలో కూర్చోదు. తండ్రి ఏమీ తీసుకోరు. వారు అంటారు, మీరు ట్రస్టీగా అయి సంభాళించండి, శ్రీమతంపై నడుచుకోండి. నేను జీవించే ఉంటాను, కొంతమంది జీవిస్తూ ఉన్నప్పుడే ట్రస్టుకు కూడా ఇచ్చేస్తారు. అకస్మాత్తుగా మరణిస్తే గొడవ జరుగుతుందని భావిస్తారు. బాబా కూడా జీవిస్తూనే కూర్చుని ఉన్నారు. వారంటారు, తండ్రికి చెందినవారిగా అయి డైరెక్షన్ ను తీసుకోండి - ఇది చేయాలా, వద్దా అని. బాబా సలహా ఇస్తారు - ఇది చేయండి, ఫర్వాలేదు - ప్రతి ఒక్కరి అవస్థపైన ఆధారపడి ఉంటుంది. కొంతమంది విల్ కూడా చేసేస్తారు. చాలామందిలో మోహం కూడా ఉంది. ఎవరైతే తమ కాళ్ళపై నిల్చున్నారో, వారికి కూడా ఇచ్చేస్తారు. తండ్రి వద్ద కొందరు తెలివైనవారు కూడా ఉన్నారు, పిల్లలకు పంచి మిగిలినది తమ కోసం ఉంచుకుంటారు. మేము దీనితోనే నడుస్తాము అని అంటారు. ఇలా కూడా చేస్తారు. వీరైతే అనంతమైన తండ్రి. ప్రతి ఒక్క బిడ్డ గురించి తెలుసు, డ్రామా గురించి కూడా తెలుసు. ఇందులో ధనం యొక్క అవసరం లేదని భావిస్తారు. ఆ మిలిట్రీపై గవర్నమెంట్ కు చాలా ఖర్చు అవుతుంది. మీకైతే ఖర్చు ఏమీ ఉండదు. రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది. మీకు తెలుసు, మొత్తం ఆస్తులు మొదలైనవన్నీ సమాప్తం అవ్వనున్నాయి. మనకు ధరిత్రియే కొత్తది మరియు సతోప్రధానమైనది కావాలి. ఇప్పుడైతే తమోప్రధానంగా ఉంది. శుద్ధమైన ఇంట్లోకి దేవి రావాలని లక్ష్మిని ఆహ్వానించేటప్పుడు మొత్తం ఇంటిని శుభ్రం చేస్తారు.

దేవతలు ఈ ధరణిపై కాలు మోపరని బాబా అర్థం చేయించారు. వారు కేవలం సాక్షాత్కారం చేయిస్తారు. సాక్షాత్కారంలో కాళ్ళు భూమిపై ఏమైనా ఉంటాయా. మీరా కూడా ధ్యానములో చూసేవారు. ఇక్కడకు దేవతలు ఎవ్వరూ రాలేరు. దేవతలు సత్యయుగములో ఉంటారు, కలియుగములో మళ్ళీ వారికి విరుద్ధంగా ఉంటారు. దేవతలకు మరియు అసురులకు యుద్ధం జరగదు. వాస్తవానికి ఇది మాయతో యుద్ధము. యోగబలముతో మాయపై విజయం ప్రాప్తింపజేసేవారు, సర్వుల సద్గతి దాత తండ్రి ఒక్కరే. మొట్టమొదట రుద్ర మాలయే ఉంటుంది. అక్కడ ఈ మాల గురించి ఎవ్వరికీ తెలియదు. బ్రాహ్మణుల మాల అయితే తయారవ్వజాలదని సంగమయుగములోనే మీకు తెలుసు. ఆ తర్వాత విష్ణు మాల ఉంటుంది. ఇవన్నీ విస్తారమైన విషయాలు. కొందరు మాకు ధారణ జరగడం లేదని అంటారు. అచ్ఛా, ఏం ఫర్వాలేదు, తండ్రిని స్మృతి చేయడమైతే సహజమే కదా. ఏ తండ్రి నుండైతే స్వర్గ వారసత్వము లభిస్తుందో, మీరు ఆ తండ్రిని ఎలా మర్చిపోతున్నారు. ఇది అద్భుతమైన సంపాదన. అయినా కూడా మాయ బుద్ధి యోగాన్ని తెంచేస్తుంది. ప్రియుడు అలంకరణ చేయించి మహారాణిగా తయారుచేస్తారు, ఇటువంటి ప్రియుడిని మర్చిపోతారు. అర్ధకల్పం మాయ యొక్క రాజ్యం నడుస్తుంది. ఇప్పుడు మీరు మాయపై విజయం పొంది జగజ్జీతులుగా అవుతారు.

ఈ ప్రపంచమంతా ఎలా నడుస్తుంది - మీకు ఆది నుండి అంతిమము వరకు తెలుసు. నాటకం చూసి వస్తారు, అందులో చివర్లో ఇప్పుడు ఈ సీను ఉంటుందని వారికి తెలుస్తుంది. ఇందులో అలా తెలియదు. మీకు తెలుసు, క్షణ-క్షణము ఏదైతే నడుస్తుందో, అది డ్రామా. డ్రామా యొక్క పట్టాలపై దృఢముగా ఉండాలి. ఏదైతే జరుగుతుందో, అది డ్రామా. అసంతుష్టం చెందే విషయమేమీ లేదు. ఎవరైనా శరీరం విడిచిపెడితే వారు వెళ్ళి తమ పాత్రను అభినయించనున్నారు. ఒక శరీరాన్ని వదిలి మరొకదానిని తీసుకుంటారు. మీ బుద్ధిలో ఈ స్వదర్శన చక్రము తిరుగుతూ ఉండాలి. మీరు శంఖధ్వని చేయాలి, తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ఈ లక్ష్మీ-నారాయణులు భారత్ యొక్క యజమానులుగా ఉండేవారని చేతిలో చిత్రము ఉండాలి. ఇప్పుడు ఇది కలియుగము. రాజ్య-భాగ్యము ఇచ్చేందుకు మళ్ళీ తండ్రి వచ్చారు. బ్రహ్మాకుమారులు, కుమారీలమైన మనం చదువుతున్నాము, తాతగారి నుండి వారసత్వం తీసుకుంటున్నాము. మీరు కూడా తీసుకోవాలనుకుంటే తీసుకోండి. ఇది మీ ఆహ్వానము, అప్పుడు చాలామంది వస్తారు, వృద్ధి జరుగుతూ ఉంటుంది. శివ జయంతి నాడు కూడా మంచిగానే శబ్దం వెలువడుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. డ్రామా యొక్క పట్టాలపై దృఢముగా ఉండాలి. ఏ విషయములోను అసంతుష్టం చెందకూడదు. సదా సంతుష్టంగా ఉండాలి.

2. ఒకరినొకరు సావధానపర్చుకుంటూ ఉన్నతిని పొందాలి. వ్యాపారం మొదలైనవి చేసుకుంటూ కూడా తండ్రి స్మృతిలో ఉండే పురుషార్థం చేయాలి.

వరదానము:- సుఖ స్వరూపులుగా అయి అందరికీ సుఖాన్ని ఇచ్చే మాస్టర్ సుఖదాతా భవ

సంగమయుగీ బ్రాహ్మణులు అనగా దుఃఖము యొక్క నామ-రూపాలు ఉండవు ఎందుకంటే సుఖదాత యొక్క పిల్లలు, మాస్టర్ సుఖ దాతలు. ఎవరైతే మాస్టర్ సుఖదాతలుగా, సుఖస్వరూపులుగా ఉంటారో, వారు స్వయం దుఃఖంలోకి ఎలా రాగలరు. బుద్ధి ద్వారా దుఃఖధామం నుండి దూరమయ్యారు. స్వయం వారైతే సుఖ స్వరూపులుగానే ఉంటారు కానీ ఇతరులకు కూడా సదా సుఖాన్ని ఇస్తారు. ఎలాగైతే తండ్రి ప్రతి ఆత్మకు సదా సుఖాన్ని ఇస్తారో, అలాగే తండ్రి కార్యము ఏదైతే ఉందో, అదే పిల్లల కార్యము. ఎవరైనా దుఃఖమిస్తున్నా కూడా మీరు దుఃఖం ఇవ్వలేరు, మీ స్లోగన్ ఉంది ''దుఃఖం ఇవ్వకండి, దుఃఖం తీసుకోకండి''.

స్లోగన్:- హర్షితంగా మరియు గంభీరంగా అయ్యే బ్యాలెన్స్ ను ధారణ చేసి ఏకరస స్థితిలో స్థితులై ఉండండి.